# ఆరోగ్య ప్రభావం మీద సమీక్షలు – ఉపోద్ఘాతం

https://youtu.be/Fe59CxyttNk?feature=shared (ఇంగ్లీషులో)

హాయ్, నా పేరు లిండ్సే. ఆరోగ్య ప్రభావం మీద సమీక్షలు (లేదా H-I-R) రాసే బృందంలో నేను భాగంగా ఉన్నాను. HIR అనేది ఒక లక్ష్యంతో నిష్పక్షపాతంగా చేసే ఒక విశ్లేషణ. ఒక బిల్లు లేదా బడ్జెట్ ప్రతిపాదన వాషింగ్టన్ రాష్ట్రంలో ఆరోగ్యం మరియు ఈక్విటీ మీద ఏవిధంగా ప్రభావం చూపగలదో తెలుసుకోవడానికి ఈ విశ్లేషణలో రుజువులను ఉపయోగిస్తారు. HRI అనేది ఆరోగ్యం మరియు ఈక్విటీ దృష్టికోణం నుండి పాలసీ-నిర్దిష్ట సమాచారాన్ని నిర్ణయాధికారులకు అందిస్తాయి.

వాషింగ్టన్ రాష్ట్రానికి చెందిన శాసనసభ్యుడు లేదా గవర్నర్ లాంటి ఎవరైనా HIR కోసం అభ్యర్థించవచ్చు మరియు ఏదైనా ప్రతిపాదన చట్టంగా ఆమోదం పొందనంతవరకు ఏ పాలసీ అంశం మీద అయినా వాటిని పూర్తి చేయవచ్చు. శాసనసభ నడుస్తున్న సమయంలో 10 రోజుల్లోపే మేము HIR పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే, శాసనసభ లేని సమయంలో గడువు విషయంలో మరింత సౌలభ్యం ఉంటుంది.

అనేక కారణాలనుబట్టి శాసనసభ్యులు HIR కోసం కోరవచ్చు. ఒక ప్రతిపాదన చట్టంగా మారడం వల్ల వచ్చే అవకాశం ఉన్న పరిణామాల గురించి తెలుసుకోవడానికి, ఒక ప్రతిపాదన గురించి సహచరులతో చర్చించడానికి లేదా ఒక ప్రతిపాదనలో ఏవైనా మార్పులు చేయడానికి కొందరు శాసనసభ్యులు ఈ HIR ఫలితాలను ఉపయోగించవచ్చు.

పూర్తి చేసిన HIR స్టేట్ బోర్డ్ ఆఫ్ హెల్త్ వెబ్‌సైట్‌లో ఉంటుంది.

మరింత సమాచారం కోసం, సందర్శించండి www.sboh.wa.gov/hir (ఇంగ్లీషులో).